


# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

- వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వమని
- ప్రజలు చేత అనిపించుకుంటోంది
- పాల్గొన్న టిడిపి బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు
- ముగతి ఈరన్న గౌడ్, గ్రామ అధ్యక్షులు భార్గవ యాదవ్

**ఎమ్మిగనూరు,, సెప్టెంబర్ 26 (నవభూమి):** కూటమి ప్రభుత్వం 100 రోజు పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు బివి జయ నాగేశ్వర్ రెడ్డి గఆదేశాల మేరకు గురువారం నందవరం మండలం ముగతి గ్రామంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, టిడిపి ముగతి గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్, ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో దశరథ రామయ్య, హాజరయ్యారు. అనంతరం తెదేపా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం 100 రోజుల్లో చేపట్టిన పనులు మరియు భవిష్యత్తులో అమలు చేయబోయే పథకాల గురించి లబ్ధిదారులకు గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. మెగా డిఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం, పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు. రూ.1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. స్థానిక సంస్థలకు రూ. 1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారు, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం, ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారు,విజయవాడ నగరం వరదలలో విలవిలలాడుతున్నప్పుడు, 10 రోజుల పాటు బస్సులో ఉండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రిలా కాపాడుకున్నారు చంద్రబాబు,ఇక మీదట కూడా ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చంద్రబాబు హామీ ఇస్తున్నారని ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వానికి అండగా ఉండాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నందవరం ఎంపీడీవో దశరథ రామయ్య,గ్రామ సచివాలయ అధికారులు, పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ, వెల్ఫేర్ నాగరాజు, వీఆర్వో చక్రవర్తి గౌడ్,సర్వేర్ దుర్గాప్రసాద్ అశ్విని,శివ కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, మహిళ పోలీస్ అనురాధ, %హాచీవీ% అరుణ,గిరిజ,టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## భూసేకరణ పనులను వేకవంతంగా

# పూర్తి చేయండి

- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**నెల్లూరు,సెప్టెంబర్ 26,(నవభూమి)::** జిల్లాలో ప్రాజెక్టులు,జాతీయ రహదారులు,రైల్వే లైన్స్, నిర్మాణాల కోసం చేపట్టిన భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని శంకరన్ హల్ లో జిల్లాలో జాతీయ రహదారులు,రైల్వే లైన్ లు, ప్రాజెక్టుల భూసేకరణపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూసేకరణ సమస్యలు పరిష్కరించి అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. రైతుల నుండి సేకరించిన భూములకు బిల్లులు చెల్లించాలన్నారు. రైతులకు బిల్లులు చెల్లించిన వెంటనే భూములు ఆధీనంలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగులోఉన్న భూసేకరణ ప్రతిపాద నలు వెంటనే కలెక్టరేట్ కు పంపాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తిక్, కందుకూరు సబ్ కలెక్టర్ పూజా,నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మలోల,కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి సీనా నాయక్, భూసేకరణ స్పెషల్ కలెక్టర్ పద్మావతి,జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.కె.చౌదరి,జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఇ డి.వి.రమణ,తెలుగు గంగా ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీవ్ కలెక్టర్ విద్యాసాగర్, సోమశీలప్రాజెక్ట్ ఎస్.ఇ రంగ బాబు,జిల్లా ఉద్యాన వన అధికారి సుబ్బారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ లాంఛనాలతో మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు



## ఆటోనగర్‌పై నిఘా ఉంచాలి

### ఆటోనగర్ యూనియన్ నాయకులు






**మార్కాపురం, సెప్టెంబర్ 26 ( నవ భూమి)** నూతనంగా బాధ్యతలు చేపట్టిన మార్కాపురం డివైఎస్పీ యు నాగరాజు, సీఐ సుబ్బారావు లను మార్కాపురం ఆటోనగర్ యూనియన్ నాయకులు గురువారం గౌరవపూర్వకంగా కలిసి పలు సమస్యలను విన్నవించారు, ఆటోనగర్లో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయని పోలీసు పర్యవేక్షణ ,గస్తి లేకపోవడంతో నిలిపి ఉన్న వాహనాల లోని సామాన్లు టైర్లు దొంగిలించడంతోపాటు మూసి ఉన్న షాపులలో దోపిడీ జరుగుతుందని ఇప్పటికే ఇలాంటి సంఘటనలు అనేకం జరిగి ఉన్నాయని వారు డివైఎస్పి సీఐలకు తెలిపారు. రౌండింగ్లో భాగంగా నైట్ డ్యూటీలలో ఆటోనగర్లో తరచూ పోలీస్ వాహనం తిరిగేలా చూడాలని, కోరారు. పట్టణంలో ట్రాఫిక్ నిర్మూలనకు చేస్తున్న కృషి హర్షనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఆటోనగర్ యూనియన్ అధ్యక్షులు, ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి ఎం ఆర్ కే బాషా, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ వలి, కోశాధికారి బద్రి, సభ్యులు మస్తాన్వలి లు పాల్గొన్నారు.

## 7వ వార్డులో.. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**ఎమ్మిగనూరు,సెప్టెంబర్ 26(నవభూమి):** వంద రోజుల్లో ఇది మంచి ప్రభుత్వం ప్రజల చేత అనిపించుకొంటోంది కూటమి ప్రభుత్వమని తెదేపా నాయకులు అంబేద్కర్,కదిరికోట షాలేమ్ అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏడవ వార్డు ఇన్చార్జి అంబేద్కర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఎమ్మిగనూరు పట్టణంలో కార్యక్రమాన్ని చేపట్టి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను తెలియజేశారు. చంద్రన్న పాలనలో రాష్ట్రం అభివృద్ధి సాధించిందన్నారు.గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి నిరంతర కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు కదిరికోట శాలెం,సూరి, తదితరులు పాల్గొన్నారు



### పోలీస్ లాంఛనాలతో మాగుంట

# పార్వతమ్మ అంత్యక్రియలు

◆ మంత్రి,ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు











**నెల్లూరు, సెప్టెంబర్ 26,(నవభూమి)::**పోలీసు లాంఛనాలతో మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు ఘనంగా ముగిశాయి.అనారోగ్య కారణాలతో చెన్నైలోని అపోలో వైద్యశాలలో చికిత్స పొందుతూ ఈనెల 25వ తేదీ ఉదయం మాగుంట పార్వతమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే.బుధ,గురువారాలు మాగుంట అభిమానులు,ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల సందర్శనార్థం ఆమె పార్థీవదేహాన్ని నగరంలోని మాగుంట లేఅవుట్‌లో గల ఆమె స్వగృహంలో ఉంచారు. పలువురు ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయపార్టీల నాయకులు, ప్రముఖులు ఆమె పార్థీవదేహానికి నివాళులర్పించారు.పార్వతమ్మ మరిది,ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని,మాగుంట కుటుంబసభ్యులను పరామర్శించారు.మాగుంట పార్వతమ్మ సేవలను గుర్తు చేసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మధ్యాహ్నం మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలను పోలీసు లాంఛనాలతో నిర్వహించారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై నివాళులర్పించారు.ప్రకాశం, నెల్లూరు రాజకీయాల్లో ఆమెకు ప్రత్యేక గుర్తింపు వుందని,ప్రజలతో మాగుంట కుటుంబానికి విడదీయలేని అనుబంధం వుందని మంత్రి గొట్టిపాటి అన్నారు.అనంతరం మధ్యాహ్నం పోలీసు లాంఛనాలతో పార్వతమ్మ అంత్యక్రియలు నిర్వహించారు.తొలుత మాగుంట నివాసంలో పార్వతమ్మ పార్థీవ దేహానికి పోలీసులు గౌరవ వందనం సమర్పించగా,పోలీసు బ్యాండ్‌తో నివాళులర్పించారు.భారీగా మాగుంట అభిమానులు,ప్రజాప్రతినిధులు వెంటరాగా నగరంలో కెవిఆర్ పెట్రోలు బంకు,ఎస్2 సినిమాహాలు,విజయ మహల్ గేటు నుంచి గాంధీబొమ్మ,కనకమహల్‌సెంటర్,ఆత్మకూరు బస్టాండు మీదుగా అంతిమ యాత్ర శ్మశానవాటికకు చేరింది.అనంతరం పోలీసులు మౌనం పాటించి గౌరవ వందనం చేశారు. పార్వతమ్మకు నివాళిగా గాల్లోకి మూడురౌండ్ల కాల్పులు జరిపి నివాళులర్పించారు. మాగుంట పార్వతమ్మ మనుమడు మాగుంట సుబ్బరామిరెడ్డి (జూనియర్) అంత్యక్రియలను పూర్తి చేశారు.ఈ అంత్యక్రియల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,దామచర్ల జనార్ధన్,పలువురు ప్రజా ప్రతినిధులు,పెద్దఎత్తున మాగుంట అభిమానులు,రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మృతి చెందిన టీడీపీ నాయకుడు వీరేశ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

◆ ఎంపీ నాగరాజు, ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి లకు వినతిపత్రం

**కోసిగి. సెప్టెంబర్26 (నవభూమి )** కోసిగి మండల తెలుగుదేశం నాయకుడి గా ఉంటూ జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం నుండి పోటీచేసిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల కోసం కృషి చేసి ఆకస్మికంగా గుండెపోటు తో మృతి చెందిన కురువ వీరేశ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వీరేశ్ భార్య కురువ పద్మ ,కుటుంబ సభ్యులు ఎంపీ నాగరాజుకు, ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి లకు వినతిపత్రం ఇచ్చారు.గురువారం నాడు కోసిగిలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం కు హాజరైన ఎంపీ నాగరాజు ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి లు స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అన్ని రకాలుగా ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు.



# అధికారులతో సబ్ కలెక్టర్ సమీక్ష సమావేశం



**కోసిగి సెప్టెంబర్26 (నవభూమి )** కోసిగి కి వచ్చిన ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మండల కేంద్రమైన కోసిగి తహశీల్దార్ కార్యాలయంలో గురువారం నాడు అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు అప్రమత్తంతో వుండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. విధులు పట్ల అలసత్వం ప్రదర్శించ కుండా ప్రభుత్వం కేటాయించిన పనులను పూర్తి చేయాలన్నారు.రెవిన్యూ సమస్యల పట్ల శ్రద్ధ చూపి ఎప్పటికప్పుడు అప్ డేట్ లో ఉండాలన్నారు. ఇందులో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతిలో వ్యవసాయం మేలు..ఏవో వెంకటకృష్ణ



**అద్దంకి, సెప్టెంబర్ 26 (నవభూమి)** అద్దంకి మండలంలోని శంఖవరప్పాడు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటకృష్ణ పాల్గొని మాట్లాడారు. ఆధునిక వ్యవసాయంతో రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. సేంద్రియ పద్ధతిలో పంటలను సాగు చేయడం వలన ఎరువులు, పురుగుమందుల ఖర్చు తగ్గుతుందని వెంకటకృష్ణ తెలియజేశారు. అనంతరం ఏడిఏ ధనరాజు మాట్లాడుతూ రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో మెలకువలు నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఆధునిక విధానాలతో అధిక దిగుబడులు

**మాడుగుల సెప్టెంబర్ 27 నవభూమి** మాడుగుల మండలం లోని వీరవిల్లి అగ్రహారం పోతన పూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎమ్.వాసుదేవ రావు ఆధ్వర్యం లో బుధవారం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్.వాసుదేవ రావు మాట్లాడుతూ వ్యవసాయం లో ఆధునిక విధానాలు ఉపయోగించి తక్కువ ఖర్చు తో అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమం లో కొండెం పూడి కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు కూడా పాల్గొని పొలాలను సందర్శించారు.ఈ కార్యక్రమం లో పాడి రైతులు పాల్గొన్నారు.



## ప్రజలు మెచ్చేలా చంద్రబాబు

# వంద రోజుల పాలన

- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ నాగరాజు,ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డిలు వెల్లడి
- సంక్షోభంలోనూ సంక్షేమం అందించిన సీఎం చంద్రబాబు
- కోసిగి రైల్వేస్టేషన్‌లో పలురైళ్లు నిలబడేందుకు కృషి









**కోసిగి.సెప్టెంబర్26 (నవభూమి )** సంక్షోభం లోనూ సంక్షేమం సృష్టించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ వంద రోజుల్లో ప్రజలు మెచ్చే పాలన రాష్ట్ర ప్రజలకు అందించడం జరిగిందని ఎంపీ, బస్తిపాటి నాగరాజు, మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి లు అన్నారు. గురువారం నాడు మండల కేంద్రమైన కోసిగిలో గ్రామ సర్పంచ్ కుమారి అయ్యమ్మ,అధ్యక్షతన మాజీ జెడ్పిటిసి జక్కిని గెని వెంకటేశులు ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం రేణుకా ఎల్లమ్మ దేవాలయం మైదానంలో జరిగింది.ఈ కార్యక్రమముకు ముఖ్య అతిథిలుగా ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి లు హాజరయ్యారు. ముందుగా కోసిగిలో రంగప్ప గట్టు వద్దనుండి ఎల్లమ్మ గుడి మైదానం వరకు తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి వారికి స్వాగతం పలికారు. అనంతరం వారు రేణుక ఎల్లమ్మ దర్శనం చేసుకోవడం జరిగింది.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంపీ నాగరాజు, ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్రం సర్వతోముఖ అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ల పెంపు, మెగా డిఎస్సి,అన్నా క్యాంటీన్, లు ఏర్పాటు చేయడం జరిగిందని, మిగిలిన సూపర్ సిక్స్ పథకాలు కూడా అంచెలంచెలుగా అమలు చేస్తారన్నారు. అలాగే కోసిగి సర్పంచ్ అయ్యమ్మ, తెలుగుదేశం నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, రామకృష్ణ లు కోసిగి సమస్యల తమ ముందు ఉంచారని , రెండు రోజుల్లోనే కోసిగి పంచాయతీ కి సంబంధించి కలెక్టర్ తో మాట్లాడి డంప్ యాడ్ కు కృషి చేస్తానన్నారు కోసిగిలో రైల్వే గేటు దగ్గర ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జ్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు..అలాగే కోసిగి రైల్వేస్టేషన్ లో కొన్ని రైళ్లు ఆగే విదంగా ,రిజర్వేషన్ బుకింగ్ కేంద్రం ను ఏర్పాటు చేసే విదంగా కేంద్రం పెద్దలతో మాట్లాడి ఏర్పాటు చేస్తానని వారు తెలిపారు..జిల్లాలో పక్షిమ ప్రాంతమైన కోసిగి మండలం అన్ని రంగాలలో ఎంతో వెనుకబడి ఉందని ముక్యంగా చదువులోనూ ఎంతో వెనుక బడిందని టీచర్లు కూడా తక్కువగా ఉన్నారని వెంటనే పై అధికారులతో మాట్లాడి టీచర్లను ఏర్పాటు చేస్తామని అలాగే , విద్యా అభివృద్ధికి కూడా కృషి చేస్తామన్నారు.అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన దేవరబెట్ట రోడ్డుకు ఒక కోటి, 30 లక్షలు, సాతనూర్ కొట్టాల కల్వర్టు కు 43 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. తాగునీటి సమస్య పరిస్కారం చేస్తామన్నారు.అలాగే కోసిగి మండలం స్పెషల్ ఆఫీసర్ శ్యాముల్ రాజు మాట్లాడుతూ కోసిగి మండల అభివృద్ధికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందులో జనసేన ఇంచార్జ్ లక్ష్మన్న, బిజెపి ఇంచార్జ్ నల్లగౌని విష్ణువర్ధన్ రెడ్డి లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ నిత్యానందరాజు, తెలుగుదేశం నాయకులు రాకేష్ రెడ్డి ముత్తురెడ్డి, రామిరెడ్డి తోవి రామకృష్ణ జ్ఞానేశ్ , అయ్యన్న, వక్రాని వెంకటేసులు, మాణిక్య రాజు,కోసిగి మండలం జనసేన నాయకుడు హనుమేష్ , మధు పంచాయతీ కార్యదర్శి తిరుమలేశ్వర రెడ్డి బిజెపి అధ్యక్షుడు రాముడు అధికారులు , పొదుపు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా కార్యక్రమం అనంతరం కోసిగి మోడల్ స్కూల్ ను ఎంపీ,నాగరాజు, ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్యాముల్ రాజులు సందర్శించి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు.

# కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణకు కృషి చేయండి

**కోసిగి ,సెప్టెంబర్26 (నవభూమి )** రాష్ట్రం లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లను ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేయాలని కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లు ఎంపీ బస్తిపాటి నాగరాజుకు, మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి కి వినతిపత్రం ఇచ్చారు.గురువారం నాడు కోసిగిలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన ఎంపి శ్రీ నాగరాజు ను ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి ని కోసిగి కళాశాలలో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు క్రమ బద్దీకరణకు సహకరించాలని వినతి పత్రం సమర్పించారు. ఆయన స్పందిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ,విద్యా శాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సాంబశివుడు, మద్దిలేటి ( ఇంగ్లీష్)) జ్యోతిర్మయి , ఇతర అధ్యాపకులు ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**అద్దంకి, సెప్టెంబరు 26 ( నవభూమి)** వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం అందిస్తున్న నగదును అద్దంకి నియోజకవర్గంలోని ఐదుగురు లబ్ధిదారులకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అందజేశారు. చిలకలూరిపేట లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అద్దంకి నియోజకవర్గం లోని కొటికలపూడి గ్రామానికి చెందిన అనపర్తి మరిడమ్ అనే బాలుడు అనారోగ్యంతో విజయవాడలోని మణిపాల్ హాస్పిటల్ లో చేరారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం వైద్యులు లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని సూచించారు. సరైన నిధుల లేమితో ఇబ్బంది పడుతుండగా... స్థానిక నాయకులు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి సీఎం సహాయ నిధికి లేఖ రాసి రూ.15 లక్షల నిధులను మంజూరు చేయించారు. ఆ చెక్కును గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులను అందుకున్న వారిలో అద్దంకి నియోజకవర్గానికి చెందిన రావిపాటి వీరాంజనేయులు, పెంట్యాల సుబ్బారావు, రావూరి అరవింద్, మార్లపాటి వీరాంజనేయులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## కూటమి వంద రోజుల పాలనపై ప్రజల సంతృప్తి

## కర్నూల్ జిల్లా టిడిపి తెలుగు రైతు అధికారిక ప్రతినిధి పి.సాయిబాబు

**కౌతాళం, సెప్టెంబరు 26(నవభూమి న్యూస్):** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, కూటమి వంద రోజుల పాలనపై ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని కర్నూల్ జిల్లా టిడిపి తెలుగు రైతు అధికారిక ప్రతినిధి పి.సాయిబాబు అన్నారు. ఈ మేరకు గురువారం కౌతాళం మండలంలోని ఉప్పర హాల్ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమ నిర్వహించారు. కూటమి నాయకుల వంద రోజుల పండుగ కార్యక్రమంలో పి.సాయిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజులకే ప్రజల చేత మంచి ప్రభుత్వంగా పిలవబడుతుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగే ప్రభుత్వమన్నారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల స్టిక్కర్ ను అతికించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు టిప్పుసుల్తాన్, దస్తగిరి, ఈరన్న , మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





# వయసు 33..

# చోరీ కేసులు 44

**రాజమహేంద్రవరం,-నవభూమి:** కంటికి కనబడిన ఇంటికి కన్నం వేయడంలో ఆరితేరిపోయారు. మూడు పదుల వయసులోనే నాలుగు పదుల కేసుల్లో చాలాసార్లు జైలుకు వెళ్లొచ్చినా దొంగబుద్ధిలో కొద్దిగా కూడా మార్పు రాలేదు. జైలుకు వెళ్లడం, విడుదల కావడం...మళ్లీ దొంగతనం చేయడం దైనందిన జీవనంగా మార్చుకున్న దొంగలను కొవ్వూరు పట్టణ పోలీసులు కటకటాల్లోకి నెట్టారు. ఎస్పీ నరసింహ కిశోర్ వీటి వివరాలను వెల్లడించారు. కొవ్వూరులోని మహమ్మద్ మహారాజ్‌కి చెందిన అపార్ట్‌మెంట్‌లో కట్టా ఉషశ్రీ నివాసం ఉంటున్నారు. గతనెల 26న బెడ్‌రూంలో నిద్రించారు. తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో మేల్కొగా బీరువా తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించారు. బీరువాలోని బంగారు వస్తువులు, నగదు, సెల్‌ఫోన్, సెల్లార్లో ఉన్న యాక్టివా కనబడకపోవడాన్ని గుర్తించారు. దీనిపై అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. దీంతో ఎస్పీ ఆదేశాలతో కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్ పర్యవేక్షణలో కొవ్వూరు పట్టణ పోలీస్‌స్టేషన్ సీఐ పి.విశ్వం ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఏవీఏ రోడ్డులో ఉంటున్న కాకినాడ జిల్లా ఏటిమొగకు చెందిన పొన్నాడ రవిశంకర్ (వీరబాబు)ను, భీమవరం పాలూరువారి వీధికి చెందిన లంకలపల్లి నాగరాజును అరెస్టు చేశామని ఎస్పీ తెలిపారు. యాక్టివా బైక్‌తోపాటు రూ.15.30లక్షల విలువ చేసే 400 గ్రాముల బంగారాన్ని రికవరీ చేశామన్నారు. మరికొంత బంగారాన్ని ఒక ఫైనాన్సులో కుదువ పెట్టారని దానిని రికవరీ చేయాల్సి ఉందన్నారు. గతంలో వీరబాబుపై పశ్చిమ గోదావరి జిల్లాలో 22, విశాఖలో 16, తూర్పు గోదావరిలో 2, శ్రీకాకుళంలో 2, విజయనగరం, అనకాపల్లి జిల్లాలో ఒక్కోటి కలిపి మొత్తం 44 కేసుల్లో జైలుశిక్ష అనుభవించాడని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఒక కేసులో శిక్ష అనుభవించి విడుదల అయ్యాడన్నారు. రెండో నిందితుడు నాగరాజుపై గతంలో క్రికెట్ బెట్టింగ్‌పై భీమవరంలో, హత్యాయత్నంపై పాలకోడేరులో నమోదైన కేసుల్లో జైలుకు వెళ్లొచ్చాడని ఎస్పీ చెప్పారు. కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన కొవ్వూరు టౌన్, రూరల్ సీఐలు పి.విశ్వం, కె.విజయ బాబు, ఎస్ఐలు పి.రవీంద్రబాబు, కె.జగన్మోహన్ రావు, హెచ్‌సీలు కె.వెంకటేశ్వరరావు, జె.శ్రీనివాసరావు, ఆర్.సత్య నారాయణ, పీసీలు అప్సారీ బేగ్, శ్రీనివాసరావు, సుగుణ కుమార్, అనీల్‌కుమార్, బేగ్ రహమతుల్లా, రాజులను ఎస్పీ అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు మరో కేసులో ఇద్దరు అరెస్టు ఒక డ్రైవరును కత్తితో బెదిరించి ఉంగరాలు, నగదు చోరీ చేసిన కేసులో రాజానగరం పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం...రాజానగరం మండలం శ్రీరాంపురానికి చెందిన వరదా మణికంఠ ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లా కుంటలో నివసిస్తూ పండ్ల వ్యాపారం చేస్తున్నాడు. ఈ నెల 22న కుంట నుంచి బొలెరోలో వస్తూ గామన్ బ్రిడ్జి రోడ్డులోని నయారా పెట్రోల్ బంక్ సమీపంలో బహిర్భూమికి ఆగాడు. అప్పటికే అక్కడ తుప్పల్లో నక్కి ఉన్న ఇద్దరు వ్యక్తులు అతడిని కత్తితో బెదిరించి రెండు బంగారు ఉంగరాలు, సెల్‌ఫోన్, రూ.10వేలు లాక్కొని పారిపోయారు. దీనిపై బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేయగా సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. కొంతమూరుకు చెందిన సాలా బలరామ్(డీజే), బాలం ఏసులను నిందితులుగా గుర్తించి అరెస్టు చేసి, చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. హైవేలపై ప్రయాణించే వాళ్లు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే 112కి ఫోన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా సీఐ ప్రసన్న వీరయ్యగౌడ్, ఎస్ఐ మనోహర్, మహిళా ఎస్ఐ రేవతి, హెచ్‌సీ అమ్మిరాజు, పీసీలు పవన్‌కుమార్, వెంకటరమణను అభి నందించారు. అయితే బహిర్భూమికి వెళ్లడం వాస్తవం కాదని తెలుస్తోంది. ఆ ప్రాంతంలో వ్యభిచారం నిర్వహిస్తున్నారని, ఈ క్రమంలో విటులు బంగారు ఆభరణాలతో ఉన్నా, వాళ్ల వద్ద డబ్బు ఎక్కువగా ఉన్నట్లు గమనించినా సదరు మహిళలు తాము ముందు గానే ఏర్పాటు చేసుకున్న వ్యక్తులు లేదా తమకు అనుకూలమైన పోలీసులకు సమాచారం ఇచ్చి ప్లాన్ ప్రకారం దోపిడీ చేయిస్తారని ప్రచారం జరుగుతోంది. తర్వాత చోరీ సొత్తును వారంతా వాటాలు వేసుకుంటారని సమాచారం. చాలా మంది ఇలా దోపిడీకి గురైనా చట్ట వ్యతిరేక పని కావడంతో తమపైన కేసు పెడతారనే భయంతో మిన్నకుండిపోతున్నారు. దీంతో తాము దోపిడీకి గురైనా పోలీసులకు ఫిర్యాదు అందడం లేదని సమాచారం.



# గోవింద శంఖారావం

**అమలాపురం -నవభూమి:** తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదాన్ని కల్తీచేసిన దోషులను కఠినంగా శిక్షించాలన్న ప్రధాన డిమాండ్‌తో గోవింద శంఖారావం పేరిట హిందూ సంఘాలు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం అమలాపురంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మహిపాలవీధిలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద నుంచి వందలాది మంది నిరసన ర్యాలీగా బయలుదేరారు. ముమ్మిడివరం గేటు సెంటర్ మీదుగా గడియార స్తంభం సెంటర్‌కు చేరుకున్నారు. వైసీపీ పాలనలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులు, రథాలు, విగ్రహాల ధ్వంసం జరిగినా పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడేమో ఏకంగా కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన కలియుగ దైవం తిరుమల వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని వైసీపీ నేతలు కల్తీ చేయడాన్ని యావత్తు ప్రపంచం యావగించుకుందని విమర్శించారు. లడ్డూ ప్రసాదం కల్తీకి కారణమైన దోషులను తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. తిరుమల పవిత్రతను కాపాడుకుంటామంటూ వందలాది మంది కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు. మాజీ సీఎం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నిరసనలో నాయకులు మెట్ల రమణబాబు, నల్లా పవన్‌కుమార్, మోకా వెంకటసుబ్బారావు, ఆకుల బుజ్జి, చిక్కం భీముడు, పిండి రాజా, గండి స్వామి, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూపరిషత్, ఆకుల బాబి-శ్రీదేవి, కోకా రాంబాబు, మేడిశెట్టి నాగభూషణం, కోన గురుస్వామి, నల్లా త్రిమూర్తులు, వరదా సూరిబాబు, నల్లా కరుణాకర్ పాల్గొన్నారు.



# పెట్టుబడి సహాయం రైతుల ఖాతాలో జమ చేయాలి

## రైతు సంఘం నాయకుల డిమాండ్




**కౌతాళం, సెప్టెంబర్26(నవభూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వము రైతాంగానికి పెట్టుబడి సహాయం కింద 20,000 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి బి. ఈరన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కౌతాళం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసిల్దార్ కి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 ఖరీఫ్ పంటల బీమా పరిహారం రైతులకు ఇవ్వాలన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించే జీవో నెంబర్ 22న రద్దు చేయాలన్నారు. భూ యజమానుల సంతకంతో నిమిత్తం లేకుండా కౌలుదారులకు గుర్తింపు కార్డు ఇవ్వాలన్నారు. తుంగభద్ర నదిపై వరదకాలువ నిర్మించాలని, అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు ఉల్లిగయ్య, సత్యప్ప, వీరేష్ ,రామలింగ, వెంకన్న, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో సత్తా చాటి బంగారు పతకం సాధించిన విద్యార్థి

## విద్యార్థిని అభినందించిన హెచ్ఎం, పీడీ

## విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**కౌతాళం, సెప్టెంబర్ 26(నవభూమి న్యూస్):** మండలంలోని ఉరుకుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నాగరాజు కర్నూలులో జరిగిన జిల్లా స్తాయి అండర్-14 పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించాడు. ఈ మేరకు హెచ్ఎం సునీతాదేవి గురువారం విద్యార్థిని అభినందించారు. అండర్-14 జిల్లాస్థాయి విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం విద్యార్థి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడని, క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. విద్యార్థి క్రీడల్లో రాణించేలా కృషి చేసిన పీడీ ఈరన్నను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీడీ ఈరన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మాడుగుల ప్రాయచిత్త దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

## మనమంతా హిందువులం - మనమంతా బంధువులం

## వర్ధిల్లాలి వర్ధిల్లాలి - హిందువుల ఐక్యత వర్ధిల్లాలి





**మాడుగుల సెప్టెంబర్ 27 నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో ప్రాయచిత్త దీక్ష గురువారం జనసేన పార్టీ ఆధ్వర్యం లో జరిగింది. తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం అపచారానికి పరిహారం కోరుతూ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయచిత్త దీక్ష కు సంఘీభావం కోరుతూ , మనమంతా హిందువులం - మనమంతా బంధువులం హిందువులంతా ఐక్యంగా జీవించాలి అంటూ మాడుగుల వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకొని ఆలయాన్ని శుభ్రం చేశారు. ఎమ్మెల్యే బండారు తో పాటు జనసేన టీడీపీ బీజేపీ నాయకులు విశ్వ హిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ముందుగా స్థానిక బస్టాండ్ ఆవరణ లో మానవహారం ఏర్పాటు చేసి హిందూ సంస్కృతిని దెబ్బ తీయ వద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హిందువులు ఐక్యంగా పాల్గొన్నారు.

# సెజ్ ఏర్పాటు కోసం ఊపందుకున్న సంతకాలు

## మాడుగుల మండలంలోని సెజ్ ఏర్పాటుకు

## సంతకాల సేకరణ కార్యక్రమం ఊపందుకుంది

**మాడుగుల సెప్టెంబర్ 27 నవభూమి** సంతకాల సేకరణ ఉపందుకునందుకు రోజు రోజుకు డిమాండ్ పెరుగుతోంది. దీంతో పెద్ద ఎత్తున సంతకాల సేకరణ ఉద్యమం నిర్వహిస్తున్నారు. మాడుగుల తో పాటు మండలం లోని గ్రామాలు సాధన సమితి సభ్యులు పాల్గొని యువతను అప్రమత్తం చేస్తూ సంతకాల సేకరణ చేస్తున్నారు. అలాగే వచ్చే నెల 16 న స్వయంగా ముఖ్య మంత్రి ని కలిసి మాడుగుల తరపున 15000 సంతకాలతో వినతి పత్రం సమర్పిస్తామని సాధన సమితి ప్రతినిధి మండల సతీష్ తెలిపారు.







# రాజుపల్లిలో మంచి ప్రభుత్వం కార్యక్రమం





**పెద్దపంజాణి నవభూమి సెప్టెంబర్ 27** పెద్దపంజాణిమండలం పరిధిలోని రాజపల్లి గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమం నిర్వహిస్తుంది కావున ఈరోజు రాజు పల్లి గ్రామంలో ఇంటింటికి "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం భాగంగా ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ అతికించి, కరపత్రాలు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో వంద రోజులు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమం గురించి ప్రతి ఒక్కటి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి భాను ప్రతాపరెడ్డి, బాలకృష్ణారెడ్డి, నాగరాజ్ యాదవ్, ప్రవీణ్ కుమార్, కిరణ్, గణేష్, జైపాల్ రెడ్డి, చందు సచివాలయ సిబ్బంది శ్రీలేఖ, నాగరేఖ, మహేష్ రాజు. టీడీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈగా రాజబాబు

**అమలాపురం -నవభూమి:** ఏపీఈపీడీసీఎల్ జిల్లా తొలి సూపరింటెండెంట్ ఇంజనీర్గా ఎస్.రాజబాబు బుధవారం ఈదరపల్లిలోని విద్యుత్శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. 2022లో జిల్లాల పునర్విభజన జీవో ప్రకారం ఇప్పటి వరకు ఇక్కడ నోడల్ అధికారిగా మోకా రవికుమార్ పనిచేశారు. విశాఖపట్నం కార్పొరేట్ కార్యాలయంలో జనరల్ మేనేజర్గా పనిచేస్తున్న రాజబాబు ఎస్ఈగా జిల్లాకు బదిలీ అయ్యారు. గతంలో ఆయన ముమ్మిడివరం సబ్ డివిజనల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్గా పనిచేశారు. పుష్కరాల సమయంలోను డీఈగా విధులు నిర్వహించారు. జిల్లా పరిధిలో రెండు ఆపరేషన్ డివిజన్లు, ఒక టెక్నికల్, కనస్ట్రక్షన్ డివిజన్, ఒక ఎమ్మార్టీ డివిజన్ ఏర్పాటు చేశారు. టెక్నికల్, కనస్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా వై.విజయానంద్, రామచంద్రపురం ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా కె.రత్నాలరావు బాధ్యతలు స్వీకరించారు. ఎమ్మార్టీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా మల్లిక నియమితులయ్యారు. ఇక జిల్లాకు సీనియర్ అక్కౌంట్స్ ఆఫీసర్ ఫైనాన్స్, అసిస్టెంట్స్ అక్కౌంట్స్ ఆఫీసర్ ఫైనాన్స్, డిప్యూటీ జనరల్ మేనేజర్, ముగ్గురు జేఏవోలు, 8 మంది సీనియర్ అసిస్టెంట్లు, 8 జూనియర్ అసిస్టెంట్లను నియమించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజబాబును రవికుమార్తో పాటు పలువురు అభినందించారు.

